విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, డిసెంబర్ 2025

# యాడికిలో వైభవంగా సీపీఐ శతాబ్ది వేడుకలు

▶ త్యాగధనుల కుటుంబాలకు ఘన సన్మానం
▶ సభకు ముఖ్య అతిథులుగా సి.జాఫర్ పినారాయణ స్వామి

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో గురువారం అజయ్ బాబు,సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, అధ్యక్షతన సిపిఐ పార్టీ వంద సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి జాఫర్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, హాజరయ్యారు. ముందుగా రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు చేతులమీదుగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీ జాఫర్, నారాయణస్వామి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 ఆవిర్భవించి దేశ స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి ప్రాణత్యాగం చేసిందన్నారు. నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసిందని పేర్కొన్నారు. ఈనాటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా త్యాగాల విజయ స్ఫూర్తి సభలను ఘనంగా నిర్వహించారు. కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతుల, ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సి.జాఫర్ పి.నారాయణ స్వామికి యాడికి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం సిపిఐ పార్టీ కోసం అమరులైన కుటుంబ సభ్యులను, సుదీర్ఘకాలం పార్టీకి సేవ లందించిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సుబ్బయ్య సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, వికే ప్రదీప్ రెడ్డి, వెంగమ నాయుడు కుమారుడు అజయ్ బాబు, శ్యామ్ సుందర్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి,సామాజికవేత్త , స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్, సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్, పెద్దవడుగూరు మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, గుత్తి మండల కార్యదర్శి రామదాసు, సీమల వాగుపల్లి సూర్యనారాయణ, ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి నరసింహ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దరాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సీపీఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, రసూల్, సీపీఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ మాజీ ఎంపీటీసీలు, పోస బాల చౌడయ్య, గుండా వెంకటమ్మ, సిబిఐ మాజీ వార్డు సభ్యులు పామిశెట్టి జయరాముడు, సిపిఐ యువ నాయకులు జూటూరు బ్రదర్స్ మహబూబ్ రబ్బాని, సర్దార్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం:** హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ చట్టం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు వి.కృష్ణుడు అధ్యక్షతన జరిగిన నగర హమాలీ యూనియన్ 2 వ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై జె. రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిగా ఉన్న హమాలీ కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం చేసి బోర్డు ఏర్పాటు చేయాలని కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నా ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచుతూ చట్టం పరిధిలోకి తీసుకురావాలన్నారు,హమాలీ కార్మికులకు ఇంటి స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండు చేశారు. హమాలీ కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో హమాలీ కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి రాజు,అనంతపురము టౌన్ హమాలీ యూనియన్ ప్రధాన కార్యదర్శి అక్బర్, వలి నాయకులు ధనుంజయ, రాము, షరీఫ్, పరమేష్, పీరా, ఖాజా హుసేన్, రామకృష్ణ, శంకర తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం..

**విశాలాంధ్ర-యాడికి:** మండలంలోని రాయలచెరువు గ్రామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి గురువారం విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడుతూ మెగా కంటి వైద్య శిబిరంలో 40 మందికి వివిధ కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 15 మందికి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు కంటి వైద్య నిపుణులు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన వారికి అల్లా బకాష్ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ అల్లా ప్రకాష్, సత్యనారాయణ, రంజిత్ కుమార్, ఎల్ఐసి ప్రసాద్, ఇస్మాయిల్, రవికుమార్ రెడ్డి, ఎస్బిఐ రాజు, సూర్యనారాయణ, న్యూ వికాస్ స్కూల్ అధినేత రామకృష్ణ, రాజశేఖర్, రామకృష్ణ పాల్గొన్నారు

## శతవసంతాల వేడుకలకు ముస్తాబైన కార్యాలయం

**విశాలాంధ్ర-ఉరవకొండ:** సిపిఐ పార్టీ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న శుక్రవారం ఉరవకొండలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, వజ్రకరూరు మండల కార్యదర్శి అస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు సుల్తాన్, గన్నే మల్లేష్, పురి తిప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఐదు కల్లు సదాశివన్ పార్టీ కార్యాలయాన్ని ముస్తాబ్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి నారాయణస్వామి తో పాటు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ సమావేశాన్ని నిర్వహించి సిపిఐ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన సీనియర్లను మానిస్తున్నట్లు వారు తెలిపారు.

## డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా లిటరరీ ఎక్సలెన్సు అవార్డు

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం :** సాహితీ-సాంస్కృతిక రంగాలలో గత రెండు దశాబ్దాలుగా విశేష కృషి చేస్తున్న ప్రముఖ సాహిత్య పరిశోధకులు డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ప్రతిష్ఠాత్మక ఆటా లిటరరీ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఈ అవార్డును ప్రకటించింది. హైదరాబాద్‌లో డిసెంబర్ 12 నుండి 27 వరకు నిర్వహిస్తున్న ఆటా వేడుకల ముగింపు ఉత్సవ సభ డిసెంబర్ 27 సాయంత్రం రవీంద్ర భారతిలో జరగనుండగా, ఆ కార్యక్రమంలో డా.హరినాథరెడ్డి ఈ అవార్డును స్వీకరించనున్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన అనేక వెలుగులోకి రాని సాహితీ, సాంస్కృతిక అంశాలు, పత్రికలను పరిశోధన ద్వారా వెలికి తెచ్చిన ఘనత డా. హరినాథరెడ్డికే దక్కుతుంది. 'సాధన' పత్రికపై చేసిన పరిశోధనకు గాను ఆయన రచించిన గ్రంథానికి 2014లో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించడం విశేషం. సాహిత్య పరిశోధనతో పాటు రాయలసీమ సామాజిక సమకాలీన అంశాలపై వందలాది వ్యాసాలు రచించి విశ్లేషణాత్మక దృష్టిని అందించారు. కేవలం పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ వంటి సంస్థలను స్థాపించి సాహితీ కార్యక్రమాలు, సాంస్కృతిక ఉద్యమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. గత దశాబ్ద కాలంగా రాయలసీమ మహాకవి సమ్మేళనాలు, సీమ సాహితీ పోటీలు, తెలుగు భాషా-సాహిత్య ఉపన్యాసాలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తూ కొత్తతరం రచయితలను సాహిత్య రంగంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఆటా ఆహ్వానంపై చికాగో, నాటా ఆహ్వానంపై డల్లాస్ వెళ్లి సాహితీ సభల్లో పాల్గొన్న ఆయన, పలు సంస్థల నుంచి అనేక పురస్కారాలు అందుకున్నారు.

## టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆనంద్

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండలంలోని దర్గా హొన్నూర్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆనంద్ ని టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఆనంద్ మాట్లాడుతూ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి పదివి ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషిచేసిన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ సర్పంచ్ కేశప్పా, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. అనంతపురం పార్లమెంట్ పరిధిలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి : సీపీఐ డిమాండ్

**విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం:** అనంతపురం నగరంలోని శారదా నగర్ నివాసి కనకదుర్గమ్మ ఇంటిని కొంతమంది అధికార చెందిన వారు కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని వారిపై కేసులు బనాయించి కఠినంగా శిక్షించాలని నగర సిపిఐ కార్యదర్శి ఎన్. శ్రీరాములు సహాయ కార్యదర్శి బి. రమణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వారు బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ప్రధాన రోడ్డును ఆనుకొని ఉన్న ఇంటిని 6సెంట్ల పై చిలుకు స్థలాన్ని 1989లో కొనుగోలు చేసి కనకదుర్గమ్మ రిజిస్టార్ చేసుకున్నారన్నారు. కనకదుర్గమ్మ సత్యసాయి కళాశాలలో అధ్యాపకురాలుగా పని చేస్తూ వారి చెల్లెలితో నివాసం ఉంటూ జీవనం కొనసాగించేవారు. వీరు ఈ నెల 3న రాజమండ్రి దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. అప్పటినుంచి ఆ ఇంటి పైన కొంతమంది కబ్జాదారుల కన్నుపడి వారు బతికుండగానే లీలమ్మ అనే గుర్తుతెలియని వ్యక్తికి దాన విక్రయం చేశారని నకిలీ డాక్యుమెంట్ సృష్టించి లీలమ్మ అనే మహిళ శేఖర్‌కు ఏప్రిల్‌లో రిజిస్టర్ కార్యాలయంలో శేఖర్ అనే వ్యక్తి నుండి ఎటువంటి ఒరిజినల్ పత్రాలు కనీసం లింక్ డాక్యుమెంట్ జిపి లేకుండానే రిజిస్టార్ కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ చేయడాన్ని అన్యాయం అన్నారు. 21వ తేదీ కొందరు రౌడీ మూకలు ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరాలను విద్యుత్ మీటర్లను పగలగొట్టేసి బీభత్సం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు సంబంధించిన కోట్లు విలువ చేసే ఆస్తులను అప్పనంగా కాజేయాలని టిటిపికి సంబంధించిన కొంతమంది ముఠా సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారే కానీ అనంతపురంలో కబ్జాలు, దాడులు, అక్రమాల పైన చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సంతోష్ కుమార్, నగర కార్యవర్గ సభ్యులు కె.అలిపిరా మాజీ కార్పొరేటర్ ఉమా మహేష్, బాధితులు సాయి పాల్గొన్నారు..

## కురువల్లిలో కార్డెన్ సెర్చ్

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** నేరాల నియంత్రణకు సమస్యాతకమైన గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన్నట్లు ఎస్ఐ నబీరసూల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు.. మండలంలోని కురువల్లి గ్రామంలో గురువారం వేకువజామున సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు, పలు అనుమానితుల ఇళ్లను సోదాలు చేసిన్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు జరిపినా, కర్ణాటకకు ఇసుక రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవన్నారు. కార్డెన్ సెర్చ్లో ట్రైనీ ఎస్ఐ నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా సుమన్

**విశాలాంధ్ర-శెట్టూరు :** నూతన ఎస్సైగా సుమన్ బాధ్యతలు స్వీకరించారు గతంలో పనిచేస్తున్న ఎస్సై రాంభూపాల్ మెడికల్ లీవ్‌లో ఉండడంతో ఇటీవలనే శిక్షణ పూర్తి చేసుకున్న నేడు శెట్టూరు ఎస్సైగా సుమన్ నూతన బాధ్యతలు స్వీకరణ అనంతరం వారు మాట్లాడుతూ మండలం లోని కర్ణాటక మద్యం, పేకాట సమస్యాత్మకగ్రామాలపై ప్రత్యేక దృష్టి వహిస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చట్ట వ్యతిరేక పై దృష్టి సారిస్తామని తెలిపారు. నూతన ఎస్సైకి జమిందార్ నాగరాజు, కానిస్టేబుల్ శ్రీనివాసులు, మల్లయ్య అభినందనలు తెలియజేశారు.

## చర్చికి రూ.10 వేల ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్:** మండలంలోని మురడి గ్రామంలో చర్చ్ పాస్టర్ ఆహ్వానం మేరకు ఎంపిటిసి తలారి గంగాధర పదివేల రూపాయల విరాళంగా ఇచ్చాడు పాస్టర్ గంగాధరకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెన్న వీర గోవిందా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, కరుణకు ప్రతీక ఏసుక్రీస్తు...

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** బొమ్మనహల్ మండలం వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు గురువారం వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని గోవిందవాడ, ఉద్దేహాళ్, బొమ్మనహాల్, రంగాపురం క్యాంప్, బండూరు, తదితర గ్రామాల్లోని క్రిస్టియన్లు ఉదయం చర్చిలకు వెళ్లి పాస్టర్లతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి బుధవారం రాత్రంతా జాగరణ చేశారు. ఉదయం క్రీస్తు జన్మదినం సందర్భంగా ఉద్ధేహాల్ గ్రామంలో టీడీపీ పార్టీ యువ నాయకుడు మున్నాఆధ్వర్యంలోకేక్ కట్ చేసి ప్రార్థనలు చేశారు స్వీట్లు పంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎస్సై నబీ రసూల్ బందోబస్తు నిర్వహించారు.

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్ :** మండలంలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు పులకుర్తి చర్చ్ పాస్టర్ డేవిడ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమ, క్షమ, కరుణ సేవను జీవితసారంగా బోధించారని పేదలు, రోగులు మరియు పీడితుల పట్ల ఆయన చూపిన దయ సమాజానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఏసుక్రీస్తు సిలువపై తన ప్రాణాన్ని త్యాగం చేసి మానవాళికి రక్షణ మార్గాన్ని చూపారు. ఆయన పునరుత్థానం ఆశ, నూతన జీవితం విశ్వాసానికి ప్రతీకగా భావించబడుతోందని తెలిపారు.

### ఉరవకొండలో ..

**విశాలాంధ్ర-ఉరవకొండ:** మానవాళికి దివ్యసందేశాలను వినిపించిన యేసుక్రీస్తు భూమిపై అవతరించిన రోజైన క్రిస్మస్ వేడుకలను గురువారం ఉరవకొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఎస్ఐ చర్చి క్రైస్తవులతో కిటకిటలాడుతూ దేదీప్యమానంగా వెలుగొందింది. ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. క్రైస్తవులు విశేషంగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలో పాస్టర్ ప్రమీల జోసెఫ్ దైవసందేశం ఇచ్చారు. అనంతరం చర్చిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సిఎస్ఐ చర్చి తో పాటు వివిధ చర్చల్లో కూడా క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఆగని విద్యుత్ గల చోరీలు

**విశాలాంధ్ర-ఎల్లనూరు (పుట్లూరు) :** పుట్లూరు, ఎల్లనూరు మండలాలలో విద్యుత్ తీగల దొంగలు రెచ్చిపోతున్నారు. బుధవారం రాత్రి కడవకల్లు, ఓబులాపురం గ్రామాలలో 13 మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగిలించినట్లు తెలిసింది. గతంలో కూడా ఇదే తరహాలో విద్యుత్ తీగలు చోరీ జరిగిందింది. విద్యుత్ తీగల చోరీలపై పలు కేసులు నమోదైనా పరిస్థితిలో మాత్రం మార్పు రాలేదని పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వైసీపీ అబ్జర్వర్లకు సన్మానం

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం:** కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూర్ రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా దొడగట్ట నారాయణని, అలాగే కంబదూర్ టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా బ్రహ్మసముద్రం మండలం ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి ని నియమించిన సందర్భంగా, గురువారం కళ్యాణదుర్గం మండలం ఎంపీపీ మార్తమ్మ ఆంజనేయులు స్వగృహంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండలం వైస్ ఎంపీపీ అనురాధమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు, మాజీ వక్ఫ్ బోర్డు సభ్యుడు షేక్షావలి, పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నరేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం తాలూకా ఉపాధ్యక్షుడు పులికల్ మల్లీ, యువజన నాయకుడు వేణు, పార్టీ నాయకుడు కుర్లపల్లి మహేష్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, పార్టీని బలోపేతం చేయడంలో అబ్జర్వర్ల పాత్ర కీలకమని పేర్కొంటూ, నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## లాలెప్పకు పార్లమెంట్ ఉపాధ్యక్ష బాధ్యతలు..

**విశాలాంధ్ర-కణేకల్లు:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనేకల్ మండలం మాజీ కన్వీనర్ లాలెప్పకు అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించిన సందర్భంలో పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలు కప్పి గులాబీ గజమాలలతో సత్కరించారు. సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన లాలెప్పకు ఈ పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## టీడీపీ జిల్లా పార్లమెంటరీ కార్యదర్శిగా సింగాడి దేవికిదేవి

**విశాలాంధ్ర-ఉరవకొండ :** టీడీపీ అనంతపురం జిల్లా పార్లమెంటరీ కార్యదర్శిగా ఉరవకొండ పట్టణానికి చెందిన సింగాడి దేవికి దేవిని అధిష్టానం నియమించింది. ఈమె ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గత ఎన్నికలలో పోటీ చేశారు. ఈ సందర్భంగా సింగాడి దేవికి దేవి గురువారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో తనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మా అత్త సరస్వతమ్మ, మామ విజయ్‌మోహన్ కూడా టిడిపి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతలను పారదర్శకంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దేవికిదేవి జిల్లా పార్లమెంటరీ కార్యదర్శిగా నియామకంపై పార్టీ శ్రేణులు, ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**విశాలాంధ్ర-రాప్తాడు:** వైసీపీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సూచించారు. వైసీపీ రాప్తాడు నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడిగా బొమ్మేపర్తి గ్రామానికి చెందిన చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డిని నియమించడం పట్ల గురువారం అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని గజమాలతో సత్కరించారు. కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మరోవైపు పార్టీ అభివృద్ధికి పాటు పడాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు.తనకు రాప్తాడు నియోజవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడిగా నియమించడం పట్ల సత్యనారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన భారతి

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగణహల్లి పాఠశాలకు చెందిన విద్యార్థి భారతి జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025లో భాగంగా డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే అంశం మీద వక్రతపు పోటీల్లో భాగంగా అనంతపురం జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో గెలుపొంది రాష్ట్ర స్థాయి లో పోటీలకు ఎంపిక అయినట్లు డిఆర్ఓ మలోల పేర్కొన్నారు. అదేవిధంగా డీఆర్ఓ మలోల ఏసిఎంఓ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా స్థాయిలో ఎంపిక కాబడినందుకు తృతీయ బహుమతిగా 2000 బహుమతి పొందింది. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రహ్లాద మరియు ఇతర సిబ్బంది విద్యార్థిని అభినందించారు రూరల్ ఏరియా నుంచి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని మరింత ముందుకు వెళ్లాలని విద్యార్థిని ప్రశంసించారు.

## అనూష అచూకీకోసం డ్రోన్‌తో గాలింపు

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండలంలోని నేమకల్లు గ్రామానికి చెందిన కల్లప్ప అనే వ్యక్తి తన ఇద్దరు కూతుర్లును ఎల్లెల్సీ కాలువలో తోసేసిన విషయం తెలిసిందే. సిందూ అనే బాలిక మంగళవారం లభ్యం కాగా అనూష అనే బాలిక అచూకి లభ్యం కాకపోదంతో బొమ్మనహాళ్ ఎస్ఐ నబీరసూల్, ట్రైనీ ఎస్ఐ నవీన్, టీడీపీ నాయకులు గాలి బసప్ప గురువారం కర్నాటకలోని శిరిగేరి, మోకా, నాగేనహల్లి ప్రాంతల్లో ఎల్లెల్సీ కాలువపై డ్రోన్ కెమెరాలను వినియోగించి పోలీసులు పరిశీలిస్తున్నారు. బాలిక అచూకీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బాలిక అచూకీ లభించే వరకు గాలింపు చర్యలు కొనసాగుతాయని పోలీసులు అన్నారు.

## వైభవంగా హిందూ సమ్మేళనం

**విశాలాంధ్ర-కణేకల్లు:** కనేకల్‌లో హిందూ సమాజ ఐక్యతను చాటిచెప్పేలా హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో గురువారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కళ్యాణ స్వామీజీ వారు హాజరై ప్రత్యేక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి లక్ష్మణ్ జీ అధ్యక్షత వహించగా, అయోధ్య రామిరెడ్డి వేదికను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కళ్యాణ స్వామీజీ మాట్లాడుతూ, ప్రస్తుత భారతదేశ పరిస్థితుల్లో హిందూ సమాజం కులాల వారీగా విడిపోకుండా ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతగానో ఉందని పేర్కొన్నారు. కులాన్ని ఇంటి గడప వరకే పరిమితం చేసి, సమాజంలో మనమంతా హిందువులమే అన్న భావనతో జీవించాలని పిలుపునిచ్చారు."మనమంతా హిందువులం మనమంతా బంధువులం" అనే నినాదాన్ని ప్రతిఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ఇలాంటి సమావేశాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అయోధ్యరామిరెడ్డి, వేలూరు మరియప్ప, హనుమాపురం జయరాం చౌదరి, మాల్యం శరభన్నగూడ, కనేకల్ ముత్తుస్వామి పాల్గొని తమ సందేశాలతో సభను ఉద్దేశించారు. అలాగే హిందూ సమ్మేళన సమితి సభ్యులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, డిసెంబర్ 2025



# 27న విజయవాడలో నిరసనను జయప్రదం చేద్దాం

**విశాలాంధ్ర-కదిరి:** పని హక్కును కాలరాసి,మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును తొలగించి (జి రామ్ జి )పేరుతో తెచ్చిన ఉపాధి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ డిసెంబర్ 27న విజయవాడలో నిరసనను జయప్రదం చేద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిబి కదిరప్ప పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ 2005 చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తూ,రాష్ట్రాలపై భారం పడేవిదంగా చర్యలకు పూనుకోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని ఉపాధి కూలీలకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై ద్వారా పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు చేయడాన్ని ఆయన ఖండించారు.గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు,రాష్ట్రాలు 10 శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే, ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచేలా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయడాన్ని వ్యతిరేకిస్తూ 27న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు బాలస్వామి,జిల్లా గౌరవాధ్యక్షులు కుల్లాయప్ప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, వెంకటనారాయణ డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి అంజన్ బాబు,ఏఐవైఎఫ్ నాయకులు ఎల్వి రమణ, అశోక్, చరణ్, బ్రహ్మయ్య, రైతు సంఘం నాయకులు చౌడప్ప, సిద్దయ్య, బాబాజీ, విమల భాయ్,ఆదిలక్ష్మి, చౌడప్ప, గంగులమ్మ నరసింహులు పాల్గొన్నారు.

# డయాలసిస్ కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేద్దాం..

**విశాలాంధ్ర-ధర్మవరం:** డయాలసిస్ కేంద్రమును మరింత అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, డాక్టర్ సోనియా, పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోతుకుంట రోడ్డు వద్ద గల నూతన ఆసుపత్రి భవనములో డయాలసిస్ (రక్త శుద్ధి కేంద్రం) ప్రథమ వార్షికోత్సవాన్ని రోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అనంతరం డయాలసిస్‌తో వైద్య చికిత్సలు అందుతున్న వారిని ప్రేమతో పలకరించి, అక్కడ వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వారు మాట్లాడుతూ ఈ డయాలసిస్ కేంద్రం 2025 డిసెంబర్ 25వ తేదీన ప్రారంభించబడి, నేటికీ ఒక సంవత్సరం పూర్తి అయిందని, మీ సమస్యలను విని, ధర్మారం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమారి యాదవ్ దృష్టికి తప్పకుండా తీసుకొని వెళ్లి మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. రోగులు, వారి సహాయకులు వైద్యం తీరు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం డయాలసిస్ రోగులకు స్పందన ఆసుపత్రి డాక్టర్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు డాక్టర్ సోనియా పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా రోగులకు మంచి వైద్య సికిత్సలను అందిస్తూ ప్రతిభగానపరిచిన అందరికీ వారు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ హాస్పిటల్ మేనేజర్ మునీంద్ర ,టెక్నికల్ అసిస్టెంట్ వేణు, గణేష్, స్టాఫ్ నర్సు శలీల, సరస్వతి, షాహిదా తదితరులు పాల్గొన్నారు.

# తలపుల ఎస్సైని కలిసిన సిపిఐ నాయకులు

**విశాలాంధ్ర-తలుపుల:** స్థానిక పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై చెన్నయ్య తలుపుల సీపీఐ నాయకులు కలిశారు ఎస్సైకు సన్మానం నిర్వహించారు తలుపులకు సంబంధించిన గురించి ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్‌బాబు జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఎల్వి రమణ సహాయ మండల కార్యదర్శి సిద్దయ్య ఖాదర్ బాషా విద్యార్థి వెంగముని పాల్గొన్నారు.

# అంబులెన్సుకు దారి ఇవ్వని వాహనదారులు ..!

**విశాలాంధ్ర-అమరాపురం:** మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్‌కు అత్యవసర వైద్య సేవల కోసం దూసుకెళ్తున్న అంబులెన్స్‌కి దారి ఇవ్వకుండా ప్రైవేట్ వాహనదారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించడం పెరుగుతోంది. ట్రాఫిక్ రద్దీని కారణంగా చూపుతూ కొందరు డ్రైవర్లు సైరన్ మోగిస్తున్న అంబులెన్స్‌కు మార్గం ఇవ్వక రహదారులను బ్లాక్ చేస్తున్నారు. ఈ పరిస్థితితో రోగుల ప్రాణాలు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబులెన్స్‌కు మార్గం ఇవ్వకపోవడం చట్టపరంగా నేరమని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. అవసరమైతే కఠిన చర్యలు, భారీ జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. "ఒక్క నిమిషం ఆలస్యం కూడా ప్రాణాంతకం కావచ్చు డ్రైవర్లు కనీస మానవత్వం చూపాలి" అని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు."అంబులెన్స్‌కు దారి ఇవ్వడం కేవలం నియమం కాదు ప్రాణాలను కాపాడే పౌర ధర్మం" అని వైద్యులు పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెరగకపోతే ఇటువంటి ఘటనలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ప్రజల నుంచి హెచ్చరికలు వెల్లువెత్తుతున్నాయి.

# మంత్రి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 56 మంది లబ్ధిదారులకు రూ. 30,49,551 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్‌బాబు లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనుకోని అనారోగ్య పరిస్థితుల వల్ల కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా ప్రభుత్వం వారి పక్కన నిలబడటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ముఖ్యంగా వైద్య అవసరాల విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయబడ కూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి అడుగు వేస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

## నివాళులర్పించిన హరీష్‌బాబు

**విశాలాంధ్ర-ధర్మవరం :** భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహానికి మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి దాదాపు 60 సంవత్సరాల రాజకీయ జీవితంలో పదిసార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా దేశ సమగ్రత కోసం, దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన మహానేత అని కొనియాడారు. 1996లో తొలిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాజకీయ కుట్రల కారణంగా 13 రోజుల్లోనే పదవీచ్యుతులైనప్పటికీ, హుందాతనాన్ని కోల్పోకుండా ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన గొప్ప నాయకుడు అన్నారు. 1999 నుండి 2004 వరకు ఆయన దేశ ప్రధానిగా సేవలందించిన కాలంలో స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్టు, జాతీయ రహదారి నెట్‌వర్క్ విస్తరణ, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి అనేక చారిత్రక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని తెలిపారు.

### ఘన నివాళులు

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** స్థానిక బస్టాండ్‌లో భారతరత్న, మాజీ ప్రధాని, యుగపురుషుడు అటల్ బీహారీ వాజ్పేయి 101వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సోమల ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రజాహితమే లక్ష్యంగా పాలన సాగించిన మహానేతగా ఆయన భారత చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. జయంతి సందర్భంగా పేదలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పీవీ శివకుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మహేష్ తదితర నాయకులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జయంతి సందర్భంగా అన్నదానం ..

**విశాలాంధ్ర-పెనుకొండ :** పెనుకొండ పట్టణంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజిపేయి శత జయంతిని పురస్కరించుకొని సత్య సాయి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపీనాథ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వాజ్‌పేయి సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవం

## తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు

**విశాలాంధ్ర-చిలమత్తూరు :** చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని చేనేపల్లిలో ప్రతి సంవత్సరం లాగానే సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు ఘనంగా గురువారం ఆలయ కమిటీ గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించారు, స్వామి వారిని తెల్లవారుజాము నుండి ప్రధాన అర్చకులు కిషోర్ స్వామి వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు, వేలసంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు వీరయ్య, శ్రీనివాసులు, బాలాజీ, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. కాగీవఆ భక్తజనసందోహం మధ్య ఆదేపల్లికి చెంది ఆదినారాయణ కుమార్తె 2 సం. తప్పి పోయి 2 గంటలపాటు గుక్కపెట్టి ఏడుస్తూ దిక్కు తోచని స్థితిలో అటుఇటుతిరగ సాగింది. బందోబస్తులో ఉన్న కానిస్టేబుల్ రమేష్ చిన్నారిని గమనించి అక్కున చేర్చుకొని వివరాలు తెలుసుకునేందుకు చాలాప్రయత్నం చేశాడు చిన్నారి చెప్పకపోవడంతో పోలీస్ మైకులో ప్రకటన చేసి చిన్నారిని తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. బారి జనసందోహం వున్న ప్రదేశాలకు వచ్చినపుడు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాని సీఐ జనార్ధన్ ప్రజలకు సూచించారు, చిన్నారి తల్లిదండ్రులుకృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ఏసుక్రీస్తు సందేశాన్ని వినిపించిన పాస్టర్లు

## వేడుకల్లో పాల్గొన్న మంత్రి సవిత

**విశాలాంధ్ర-పెనుకొండ:** స్థానిక చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ క్రిస్మస్ కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సమాజంలో ఐక్యత, ప్రేమ, సోదర్య భావాలు పెరగాలని, అందరూ సంతోషంగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, చర్చ్ పాస్టర్లు పాల్గొన్నారు.

# సుఖశాంతులు వెల్లివిరియాలి

**విశాలాంధ్ర-కదిరి:** క్రిష్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి కుటుంబంలో సుఖ శాంతులు వెల్లివిరియాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.గురువారం టవర్ క్లాక్ సమీపంలోని సిఐ జీఎం మిషన్ చర్చ్‌లో ఏర్పాటు చేసిన కేక్‌కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ,సహనానికి ప్రతీక అన్నారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ పెద్ద ఎత్తున ఫాస్టర్లు క్రైస్తవులు, పాల్గొన్నారు.

# సర్వ మానవాళికి శుభసందేశం

**విశాలాంధ్ర-ధర్మవరం :** సర్వ మానవాళికి శుభసందేశం క్రిస్మస్ పండుగ అని ఫాదర్, విచారణ కర్త ఆంథోనీ రాజ్ తెలిపారు. గురువారం పట్టణంలోని రైల్వే స్టేషన్లో సెయింట్ ఆంద్రు కేథలిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఫాదర్ ఆంథోనీ రాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రపంచ శాంతి కొరకు ప్రార్థనలు చేశారు. తదుపరి ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చర్చ్ విద్యుత్ దీప అలంకరణలతో చక్కగా అలంకరించిన వైనం క్రైస్తవులను ఎంతగానో ఆకట్టుకుంది.

# పాపులను రక్షించుట కొరకే క్రీస్తు రాక

**విశాలాంధ్ర-ధర్మవరం:** మానవులతో దేవుడు తిరిగి మమేకమైన రోజును క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్నామని పాస్టర్ మేషకు తెలిపారు. పోతుకుంట రోడ్డు దుర్గా నగర్ లో గల ఎల్ఈఎఫ్ చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలను క్రైస్తవుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. పాస్టర్ మాట్లాడుతూ క్రీస్తు రాకకు ప్రధాన కారణం పాపులను రక్షించుకొనుటకేనని తెలిపారు. చర్చి ఆవరణములో క్రీస్తు ప్రభువు కథల పుస్తకాలు, ఫోటోలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. జాషువా, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరుణా సముద్రుడు ఏసుక్రీస్తు

**విశాలాంధ్ర-ధర్మవరం:** కరుణాసముద్రుడు యేసు క్రీస్తు అని పాస్టర్ జాన్ తెలిపారు. గురువారం పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల ఎస్ఐయు చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా క్రైస్తవుల నడుమ జరుపుకున్నారు. పాస్టర్ జాన్ మాట్లాడుతూ అనంత ప్రేమ అపారదయ యేసు క్రీస్తు అని, పాపం అనేది కుష్టి వ్యాధి కంటే భయంకరమైనదని ఏసుప్రభు తప్ప ఆ వ్యాధి నుంచి మరెవరు తప్పించలేరు అని తెలిపారు. కార్యక్రమంలో చర్చ్ కార్యదర్శి సుకుమార్, కోశాధికారి సౌభాగ్య, డీకెన్ మెంబర్స్ పాల్గొన్నారు.

మానవులను పాపముల నుండి విముక్తి కలిగించడానికి ఏసుక్రీస్తు జన్మించాడని పాస్టర్ సుందర్ సింగ్ తెలిపారు. పట్టణంలోని లక్ష్మీ నగర్లో గల బేతేలు బాపిస్ట్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. పాస్టర్ మాట్లాడుతూ యేసు ప్రభువు బోధనల ద్వారా ప్రేమ, దయ, క్షమాపణ, గుణం ప్రతి ఒక్కరూ పాటించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో పెద్దలు మోహన్ బాబు నారాయణస్వామి మనీ, కిరణ్, మధు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తిప్పేస్వామి

**విశాలాంధ్ర-రొళ్ళ:** కొడగార్లగుట్ట కాలోని గ్రామం నందు వైకాపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అంజి వారి స్వగృహంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్.తిప్పేస్వామి పాల్గొన్నారు. క్రీస్తు ఆశీస్సులతో సమస్త ప్రజానీకం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అలుపనపల్లి శ్రీనివాస్, మెళవాయి సర్పంచ్ రంగనాథ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మంజునాథ్ పట్టణ సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాజశేఖర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** మండల కేంద్రంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి తుమ్మల మనోహర్ క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మలకల వేముల క్రాస్ ప్రాంతంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎన్డీఏ కూటమి నాయకులైన బండి మల్లికార్జున, బండి నాగరాజు, మాదాసు వీర్నారప్ప, హేమంత్, బెల్లం సూర్యనారాయణ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగం వంటి విలువలు ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని అన్నారు. అన్ని మతాలు, వర్గాలు పరస్పర గౌరవంతో కలిసి ముందుకు సాగితేనే సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం బలపడుతుందని పేర్కొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర-నల్ల చెరువు:** మండల కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చిలో పాస్టర్ జాషువా నాయక్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు. జి.జాన్స నాయక మాట్లాడుతూ క్రీస్తు బోధనలు శాంతి ఐక్యత భావాలు పెంపొందిస్తున్నాయన్నారు. క్రిస్మస్ సందేశాన్ని వినడానికి వచ్చిన ప్రజలకు భోజనం సౌకర్యం కల్పించారు.

# విజయలక్ష్మికి మోటివేషనల్ స్పీకర్ అవార్డు

**విశాలాంధ్ర-ధర్మవరం:** ధర్మవరం పట్టణానికి చెందిన బీరే విజయలక్ష్మి మోటివేషనల్ స్పీకర్ అవార్డు అందుకున్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈనెల 20, 21వ తేదీల్లో రీజియన్-1 స్ఫూర్తి సంస్థ నిర్వహణలో రెండు రోజులు పాటు ట్రైన్ ది ట్రైలర్ వర్క్ షాపును నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచి 30 మంది ట్రైనర్లు పాల్గొని వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, స్టేజ్ ప్రజెంటేషన్ ట్రైనింగ్, మెదడాలజీ వంటి కీలక అంశాలపై సమగ్ర శిక్షణ పొందడం జరిగిందని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో తాను ప్రతిభ కనపరిచి తనకు ఉత్తమ మోటివేషనల్ స్పీకర్‌గా ఎంపికై అవార్డుతో పాటు సర్టిఫికెట్ ముఖ్య అతిథులైన ఇంపాక్ట్ నేషనల్ సంస్థ ఫౌండర్ నాగేశ్వరరావు, యాక్టర్ ప్రదీప్ ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి, ఇంపాక్ట్ హెడ్ బోర్డ్ మెంబర్ శ్యామ్ రాథోడ్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస పెరుమాళ్ళ చేతుల మీదుగా తాను తీసుకోవడం జరిగిందని తెలిపారు.

# ఘంటసాల జయంతి ఉత్సవాలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కళాజ్యోతి ప్రాంగణంలో ఈనెల 27వ తేదీ శనివారం సాయంత్రం 6:30 గంటలకు పద్మశ్రీ గంటసాల జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కళాజ్యోతి అధ్యక్షులు కుంటిమల నారాయణ, కార్యదర్శి బాల గొండ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని దాము నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఘంటసాల అభిమానులు పెద్ద ఎత్తున గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఉన్న వారు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఎస్ఐను సన్మానించిన నాయకులు

**విశాలాంధ్ర-రొళ్ల:** మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గౌతమిని గురువారం మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు క్రిష్ణమూర్తి,డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు నారాయణప్ప, రొళ్ళ పంచాయితీ కన్వీనర్ తూబినకుంట నాగేంద్ర బూత్ ఇంచార్జ్ నాగరాజు పాల్గొన్నారు..

# మృతునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-కొత్త చెరువు:** మండల పరిధిలోని తలమర్లకు చెందిన ఎమ్మెల్యే గన్‌మెన్ భాస్కర్‌రెడ్డి తండ్రి తమటం ఓబుల్‌రెడ్డి మృతి చెందాడు గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్ శ్రీనివాసులు, తలమర్ల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సుమతికి ఘన సన్మానం

**విశాలాంధ్ర-గాండ్లపెంట :** మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సుమతిని టీడీపీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అలాగే సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్, సొసైటీ బ్యాంకు చైర్మన్ రామానుజన్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, పాల్గొన్నారు.

# అనారోగ్యం తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**విశాలాంధ్ర-పెనుకొండ/రొద్దం :** రొద్దంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రొద్దం మసీదు వీధిలో నివాసముంటున్న నాగార్జున(37) కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడు తున్నాడు చికిత్స పొందిన వ్యాధి నయం కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు మృతినికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు బంధువులు తెలిపారు

# ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

**విశాలాంధ్ర-పెనుకొండ:** ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ గోపీనాథ్ ఎన్నికైన సందర్భంగా సత్యసాయి జిల్లా మాదిగ ఉద్యోగులు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈయఫ్ నాయుకులు మాట్లాడుతు జిల్లాలో నలుమూలల దళితలకు ఎలాంటి సమస్య వచ్చిన బీజేపీ పార్టీ తరుపున మా వంతు కృషి చేసి సమస్యలు సాధన కోసం ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నాము అని తెలియజేశారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్, ప్రధాన కార్యదర్శి పోతలయ్య, రాష్ట్ర ఎంఈ యఫ్ నాయుకులు మధు, శివకుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట శ్రీనివాసులు పెనుకొండ ఎంఈఎఫ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మరియు ఇతర జిల్లా కమిటీ వాళ్ళు ఇతర మాదిగ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

## - రూ. 8 లక్షల విలువైన బంగారం రికవరీ

**విశాలాంధ్ర-బత్తలపల్లి:** పోలీసులు చురుగ్గా వ్యవహరించి అంతర్ జిల్లా దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, ముగ్గురు మైనర్లను (చట్టంతో సంఘర్షణలో ఉన్న బాలురు) ఆధీనంలోకి తీసుకున్నారు. వీరి నుండి సుమారు 8,00,000/- రూపాయల విలువైన 12 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. నిందితుల వివరాలు వనర్చీ కోటయ్య ఏ యోగి (30)డ్రైవర్, ఆదోని టౌన్. వనర్చీ పిలీషా (25) ఆదోని టౌన్.సింద్య శాంతి (23)ఆదోని టౌన్.వీరితో పాటు ముగ్గురు మైనర్ బాలురు ఈ నేరాల్లో పాలుపంచుకున్నారు.

ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ధర్మవరం ఎస్డీపిఓ హేమంత్ కుమార్ పర్యవేక్షణలో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర మరియు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది.గురువారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో బత్తలపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో డిసెంబర్ 23న బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగు నుంచి 4 తులాల బంగారు గొలుసు చోరీ., అదే రోజు తాడిపత్రి రోడ్డులో మరో మహిళ బ్యాగు నుంచి 4 తులాల బంగారు గాజుల చోరీ. పాత కేసు: 2022 డిసెంబర్‌లో ధర్మవరం-అనంతపురం బస్సులో ప్రయాణిస్తున్న మహిళ వద్ద బంగారు ఆభరణాల (గొలుసు, ఉంగరం, కమ్మలు) చోరీ.. కేసును ఛేదించి, రికార్డు సమయంలో సొత్తును రికవరీ చేసిన ధర్మవరం ఎస్డీపిఓ హేమంత్ కుమార్, సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర మరియు కానిస్టేబుళ్లు సుదర్శన్ నాయుడు, అనిల్‌కుమార్,నాగార్జున, హెూంగార్డ్ అస్మాను ఎస్పీ అభినందించారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

**విశాలాంధ్ర-లేపాక్షి:** స్థానిక జామియా మసీదు లో జామియత ఉలమా మదరాస వారి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ చలి కాలంలో పేదలకు వృద్ధులు చాలా ఇబ్బంది పడుచున్నారని వారికీ మదరస వారు పంపిణీ చేయడం చాలా మంచి పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సెక్షవలి, జాకిర్, ఉస్మాన్ సాబ్, మంజునాథ్, ఆంజనరెడ్డి, అంజి పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 26, డిసెంబర్ 2025

## విజన్ స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ గణిత రైతు దినోత్సవం

**విశాలాంధ్ర-యాడికి :** మండలంలోని పిన్నేపల్లి గ్రామంలో విజన్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి పిన్నేపల్లి గ్రామ ప్రజల చేత పూలమాల వేసి నివాళులర్పించారు. రామానుజన్ అతి చిన్న వయసులోనే గణితం పట్ల అసాధారణ ప్రతిభ కనబరిరని, ఆయన రాసిన పుస్తకాలలోని సమస్యలకు సమాధానం కనుక్కోవడానికి ఇప్పటి శాస్త్రజ్ఞులకు కూడ కష్టతరమని, దీనిని బట్టి ఆయన మేధో సంపత్తి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్ తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులు పడే కష్టాన్ని నాటిక రూపంలో వివరించారు కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు మరువలేనివి

### వాజ్ పేయికి ఘన నివాళులు

**విశాలాంధ్ర-అగళి :** భారతరత్న, మాజీ ప్రధాని, యుగపురుషుడు అటల్ బీహారీ వాజ్పేయి 101వ జయంతి వేడుకలను గురువారం మండలకేంద్రంలో బిజెపి టిడిపి నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. మండల బిజెపి అధ్యక్షులు విక్టోరియా రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి అటల్ బీహారీ వాజ్పేయి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాహితమే లక్ష్యంగా పాలన సాగించిన మహానేతగా ఆయన భారత చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు ఎన్ .కె. ఈరాచిక్కప్ప సీనియర్ టిడిపి నాయకులు కల్లప్ప మాజీ సర్పంచ్ రవికుమార్ సీనియర్ బిజెపి నాయకులు దొడ్డరాంగేగౌడ,క్రిష్ణప్ప, శోభా,హుళ్లేకేరాతిమ్మప్ప, మాధుడీ దేవరాజు, ఆనందనాయక్, నాగేంద్ర, పాల్గొన్నారు.

**విశాలాంధ్రం-రొద్దం:** మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు ఇదే పేద ప్రజలకు దేశానికి రక్షణ పరంగా భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లారని వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీరుగాంటి వేణుగోపాల్ మండల కన్వీనర్ ఈ పవన్ కార్యదర్శి తొగట రవిశంకర్ రవిశంకర్ తిప్పయ్యస్వామి గంగాధర్ గుప్తా పాల్గొన్నారు.

### రోగులకు పండ్లు పంపిణీ

**విశాలాంధ్ర-కణేకల్లు:** కణేకల్ బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా కార్యదర్శి కరణం నరేంద్ర స్వామి వారి ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. నరేంద్ర స్వామి మాట్లాడుతూ దేశం కొరకు వాజపేయి తన జీవితాన్ని త్యాగం చేశారని, ఈ రోజు దేశంలో అందరికీ టెలికాం రంగం అందుబాటులో ఉండటానికి వాజపేయి ఆజ్యం పోశారని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కణేకల్ మండల అధ్యక్షులు తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి క్రాంతికుమార్ యాదవ్, కిసాన్ మోర్చా కార్యదర్శులు మల్లయ్య చౌదరి, మాల్యం విజయకుమార్,చిక్కన్న, నాగభూషణం నేత్రవతి పాల్గొన్నారు.

## హిందువుల ఐక్యత కోసమే సమ్మేళనం..

**విశాలాంధ్ర-శెట్టూరు:** హిందువుల ఐక్యతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో శెట్టూరు మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం గురువారం ఘనంగా జరిగింది అంజనేయస్వామి ఆలయ ఆవరణంలో నిర్వహించిన ఈ సభకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, హిందూ సమాజ ప్రతినిధులు హాజరయ్యారు. హిందూ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కరిబసవ రాజేంద్ర మహాస్వాములు, దేవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత ధర్మ జాగరణ ప్రముఖ్ మాట్లాడుతూ, ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 80 వేల సమ్మేళనాలు నిర్వహించామని తెలిపారు. దేశం బానిసత్వంలో ఉన్న కాలంలో ఆర్ఎస్ఎస్ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిందని, బ్రిటిష్ పాలన కాలంలోనే కాకుండా తరువాత కూడా జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రపంచంలో 50కి పైగా ఇస్లాం దేశాలు ఉన్నాయని, అయితే హిందూ సమాజం ప్రధానంగా ఒక్క భారతదేశంలోనే ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు. హిందూ సమాజం సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందని, సమైక్యత కోసం ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందని వక్తలు అన్నారు. దేశ ప్రజలు తమ పూర్వీకులు, సంప్రదాయాలను మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిర్వహకులు మాజీ సర్పంచ్ రమేష్, అయ్యగార్లపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి భారతి, సోమనాథ్ రెడ్డి, భోగి నంజన్ రావు, ఆదిశేషు, నగేష్, వీరేంద్ర,నవీన్, విరుపాక్షి రెడ్డి, నాగరాజ్ యాదవ్,తిప్పమయ్యా,పుచ్చిన నాగరాజు పాల్గొన్నారు.

## హిందూపూర్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బోయ వెంకటరాముడు

**విశాలాంధ్ర-రాప్తాడు:** తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు బోయ వెంకటరాముడు, అధికార ప్రతినిదిగా పాలచెర్ల ముత్యాలప్ప నియమితులయ్యారు. ఈ బాధ్యతను తనకు అప్పగించినందుకు పార్టీ ఆశయాలకు అనుగుణంగా జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు, ప్రధాన కార్యదర్శి హనుమప్ప ఆదేశాలతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. తన నియామకానికి తోడ్పాటునందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, రాప్తాడు మండల ఇంచార్జి ధర్మవరపు మురళీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్లు పనులు ప్రారంభం

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** మండల పరిధిలోని తలమర్ల గ్రామంలో బస్టాండ్ కూడాల నుండి నాగిరెడ్డిపల్లి కి వెళ్లే తారు రోడ్డు వరకు మండల పరిషత్ నిధులు 16 లక్షల రూపాయలు మంజూరు కావడంతో ఆ రోడ్డు పనులను గురువారం ఎంపీపీ గాయత్రి రెడ్డప్పరెడ్డి, సర్పంచ్ రత్నమ్మ, ప్రారంభించారు. గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణానికి మండల గ్రాండ్ నుండి నిధులను మంజూరు చేశామని ఈ పనులను త్వరతిగతినం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖమ్మం నా, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా షాబీరా బాను

**విశాలాంధ్ర-పెనుకొండ:** హిందూపురం పార్లమెంట్ కమిటీలో పెనుకొండ పట్టణం దర్గాపేటకు చెందిన 8వ వార్డ్ ఇంచార్జ్ షఫీక్ భార్య. సాబీ రా భానుకు స్థానం కల్పించిన రాష్ట్ర మంత్రి సవితమ్మకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు. తెలియజేశారు ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మరింత బలోపేతానికి కృషి చేస్తామని సాబిరా బాను షఫీక్ తెలిపారు. ఆమెతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి అధికార ప్రతినిధికి ఘన సన్మానం

**విశాలాంధ్ర-లేపాక్షి :** కార్యకర్తగా సీనియర్ నాయకులు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ కి సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా పార్టీ నియమించడం తో గురువారం మధ్యాహ్నం ఆయనని రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పార్టీ కోసం ప్రజల సేవ కోసం చేసిన సేవలకు తెలుగుదేశం రాష్ట్ర కమిటీ హిందూపూర్ శాసనసభ్యులు బాలకృష్ణ ఆదరా అభిమానంతో జిల్లా అధికార ప్రతి నిధిగా నియమించడం తో ఆయనని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో నాయకులు గోవింద్, అంజి, రవి, రఫీక్, రమేష్ మంజునాథ్, నాగరాజు, బసస్వామి, సెక్షవాలి పాల్గొన్నారు..

## వేమారెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానం

**విశాలాంధ్ర-పెనుకొండ:** గోరంట్ల మండల కేంద్రం నందు జనవరి 19వ తేదీన యోగి వేమారెడ్డి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవితను ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేసిన గోరంట్ల రెడ్డి సంఘం నాయకులు వారి ఆహ్వానాన్ని మన్నించి తప్పక విచ్చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు

**విశాలాంధ్ర-పెనుకొండ:** దుద్దె బండ పంచాయతీలోని చంద్రగిరి, గొల్లపల్లి, దుద్దేబండ గ్రామాలలో శ్రీ భక్త కనకదాస కురుబ కమ్యూనిటీ భవనానికి. హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి రూ.15 లక్షలు మంజూరు చేశారు. అనంతరం ఆయనకు మూడు గ్రామాల ప్రజలు కురువ కులస్తులు అనంతపురం వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మధుమతి రెడ్డి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-హిందూపురం :** చౌళూరు గ్రామం నందు హిందూపురం నియోజకవర్గం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి గారి జన్మదిన వేడుకలను, తమ స్వగ్రామం చౌళూరు గ్రామంలో స్వర్గీయ చౌళూరు రామకృష్ణ రెడ్డి గారి మిత్ర మండలి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మినీ అంగనవాడీ కార్యకర్తలకు అప్ గ్రేడ్ చేస్తూ ప్రొసీడింగ్స్ అందజేత

**విశాలాంధ్ర గుడిబండ :** మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అంగనవాడి వర్కర్లకు, హెల్పర్లకు ప్రభుత్వం అందిస్తున్న సెల్ ఫోన్‌లను మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు, జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 438 సెల్‌ఫోన్లను అంగన్వాడీలకు ఎమ్మెల్యే అందించారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా 44 అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తూ... సంబంధిత ప్రొసీడింగ్ ఆర్డర్ల కాపీలను అంగనవాడీ కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు ముందస్తు పాఠాలు బోధిస్తూ, వారికి నాణ్యమైన భోజనం అందిస్తూ, తల్లిలా లాలిస్తూ చూసుకునే ఐసిడిఎస్ సేవలను కూటమి ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెల్తుందని అంగనవాడి సెంటర్ లో చిన్న చిన్నగా పాఠాలు నేర్చుకోవడం మొదలు పెడుతున్న చిన్నారుల భవిష్యత్తును మంచి మార్గంలో పెట్టాల్సిన కీలక బాధ్యత అంగనవాడి కార్యకర్తల పైనే ఉంది. ప్రారంభ దశలోనే మంచి అలవాట్లు నేర్పిస్తే...వారు పెద్దవారు అయినకొద్దీ ఆ మార్గంలోనే వెళతారు. ప్రతి అంగనవాడి టీచర్లు బాధ్యతగా పిల్లల భవిష్యత్తుకు తీర్చిదిద్దే మొదటి గురువులవుతారని వారికి సరైన సమయానికి నాణ్యమైన భోజనం అందించి గరవేతులకు బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని బాధ్యతగా అందించాలని. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆగళి జెడ్పీటీసీ ఉమేష్, మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఐసిడిఎస్ సిడిపిఓలు సూపర్వైజర్లు మోడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు.. ప్రత్యేక ప్రార్థనలు

**విశాలాంధ్ర-నంబులపూలకుంట:** మండలంలోని అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని షాలోన్ ప్రార్థనా మందిరంలో ఉదయం నుంచే క్రీస్తు బోధనలు చేపట్టారు. ఈ సందర్భంగా పాస్టర్లు లక్ష్మయ్య, ఎడ్వర్డ్ మాట్లాడుతూ పాపులను రక్షించుటకై క్రీస్తు పరలోకమునకు వచ్చాడని, సిలువపై లోకమంతటివారి పాపాలను మోసాడని తెలిపారు. అనంతరం క్రీస్తు బోధనలతో కూడిన గీతాలు ఆలపిస్తూ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో..

### క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డీకే బాబు

**విశాలాంధ్ర-తలుపుల:** మండలం పరిధిలోని కుర్లి పంచాయతీ సిద్దుగురి పల్లి చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో కన్వీనర్ డికే బాబు పాల్గొన్నారు. డీకే బాబు మాట్లాడుతూ క్రీస్తు ఆశీస్సులతో సమస్త ప్రజానికం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అనంతరం సిద్ధగురుపల్లికి చెందిన చర్చకు ప్రహరీ గోడ తన సొంత ఖర్చులతో నిర్మిస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్లీ శివారెడ్డి, ఆవుల వివేకానంద రెడ్డి, ఉత్త రెడ్డి, మౌలా, హిదాయతుల్లా, తులసి, సలీం, క్రైస్తవ సోదరులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉరవకొండలో..

### ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర-కొత్తచెరువు :** కొత్త చెరువులోనే అన్ని చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి పాస్టర్లు క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మానవాళికి క్రీస్తు సందేశం వినిపించారు. అనంతరం కేకుకట్ చేసి ఈ పండుగ వేడుకలను నిర్వహించారు వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.

యాడికిలో..

### ప్రేమ, కరుణకు ప్రతీక ఏసుక్రీస్తు

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్:** మండలంలోని ఏసుక్రీస్తులు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు పులకుర్తి చర్చ్ పాస్టర్ డేవిడ్ ఏసుక్రీస్తు క్రైస్తవ మత స్థాపకుడు. ఆయన ప్రేమ, క్షమ, కరుణ మరియు సేవను జీవిత సారంగా బోధించారు. పేదలు, రోగులు పీడితుల పట్ల ఆయన చూపిన దయ సమాజానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఏసుక్రీస్తు సిలువపై తన ప్రాణాన్ని త్యాగం చేసి మానవాళికి రక్షణ మార్గాన్ని చూపారు. ఆయన పునరుత్థానం ఆశ, నూతన జీవితం విశ్వాసానికి ప్రతీకగా భావించబడుతోందని పేర్కొన్నారు.

శెట్టూరులో..

కణేకల్‌లో..

## వంద వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

**విశాలాంధ్ర-అగళి :** మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మడకశిర నియోజకవర్గం అగళి మండలం హళ్లికేర గ్రామం వైస్సార్సీపీ నుండి 100 కుటుంబాలు, రోళ్ల మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైస్సార్సీపీ, మడకశిర మండలం లోని నీలకంఠాపురము గ్రామం కాంగ్రెస్ పార్టీ నుండి 20 కుటుంబాలు టిడిపి లోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి మడకశిర శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ సత్య జిల్లా టిడిపి అధ్యక్షులు ఎం. ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉమేష్, ఐదు మండలాల కన్వీనర్లు తిప్పేస్వామి, జి కె ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు, కుమార్ స్వామి, దాసిరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచుయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు క్రిష?ప్ప, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించిన మంత్రి సవిత

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండలోని రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత క్యాంప్ కార్యాలయానికి వివిధ సమస్యలు, కారణాలపై విచ్చేసిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులతో సమావేశమై వారి సమస్యలను విని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత రొద్దం మండలంలోని ఆర్ లో చర్ల పంచాయతీ ఆర్ ఎల్ కొత్తూరు గ్రామంలో స్మశాన వాటికి దారి లేక ఇబ్బంది పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు కోరారు.

## వాజ్‌పేయి సేవలు అనన్యమైనవి

**విశాలాంధ్ర-ధర్మవరం:** భారతదేశానికి వాజ్పాయ్ ప్రధానమంత్రిగా చేసిన సేవలు అనన్యమైనవని ఏపీయూఎస్ నాయకుడు అన్నం అరవింద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో జిల్లా గౌరవ సలహాదారులు అన్నం అన్నం అరవింద్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వాజ్‌పేయి సర్వ శిక్ష అభియాన్ అనే పథకంతో అందరికీ విద్యను అందించిన మహనీయులని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సంజీవులు, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, యూనివర్సిటీ లెక్చరర్ వాసుదేవయ్య, వీహెచ్పీ వేణుగోపాల్, రామకృష్ణ, రిటైర్డ్ ఆర్టీసీ దూలప్ప తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితకు ధన్యవాదాలు

**విశాలాంధ్ర-పెనుకొండ:** జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడిగా గోరంట్ల మండలం కమ్మవారి పల్లికి చెందిన సుధాకర్ రెడ్డిని జిల్లా కార్యదర్శిగా గోరంట్ల మండలం జీనం వాండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరేష్ ని తెలుగుదేశం పార్టీలో చోటు కల్పించినందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు వీరు ధన్యవాదాలు తెలియజేశారు. సన్మానం చేశారు. మంత్రి సవిత మా మీద ఎంత నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించారని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు.

## జిల్లా టిడిపిలో చోటు కల్పించినందుకు మంత్రికి సన్మానం

**విశాలాంధ్ర-పెనుకొండ :** సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలుగా పరిగి మండలంకు చెందిన వెంకట లక్ష్మమ్మను కమిటీలో నియమించగా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర మంత్రి సవిత ని కలసి ధన్యవాదాలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జిల్లా తెలుగుదేశం పార్టీలో చోటు కల్పించినందుకు పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని మహిళలను తెలుగుదేశం పార్టీ వైపు పనిచేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మంత్రిని సన్మానించారు ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు బేబీ, అనసూయమ్మ, లక్ష్మీ దేవమ్మ,చంద్రకాంతమ్మ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

**విశాలాంధ్ర-గాండ్లపెంట:** మండల టిడిపి నాయకులు గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను కలిసి ఘనంగా సన్మానించారు. మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నా పై నమ్మకం ఉంచి కన్వీనర్ పదవి ఇచ్చినందుకు నేను విశ్వాస భాధ్యుడనై ఎల్లవేళలా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ చైర్మన్ రామానుజన్ రెడ్డి మాజీ కన్వీనర్ కొండయ్య, దొనికొండ ఆనంద్, షేక్ ఆసిఫ్, సికిందర్, అక్రమ్, కోకన్వీనర్ సిద్దారెడ్డికురుమామిడి గ్రామ అధ్యక్షుడు లోకేష్ తుపల్లి బూత్ కన్వీనర్ రియాజ్ పాల్గొన్నారు.